# కుసుమ జయభేరి

తెలుగు సాహిత్య సేవా సాంస్కృతిక e-మాసపత్రిక



## KUSUMA JAYABHERI E-MAGAZINE

Monthly Telugu Language.


సంపుటి-11 సంచిక-1 అక్టోబర్-2025 ఎడిటర్ - డాక్టర్ రాధా కుసుమ




Ph: +91 99892 41319 | Email: kusumajayabheri@gmail.com
www.kusumajayabheri.org

# ఈ మాసపు అతిథి

## కవి పరిచయం: భూపతి నారాయణమూర్తి



అది 17-09-1921 తేది
తూర్పుగోదావరి జిల్లా
అప్పనిరాములంక గ్రామం.

వరద నీరు ఓ గుడిసె లోపల నుండి ప్రవహిస్తోంది. అదే సమయంలో ఓ తల్లి ప్రసవించిన బాలుడ్ని మంత్రసాని చేతుల్లో తీసుకొనే టప్పుడు నీటిలో పడిపోయాడు. ఆమె కొట్టుకు పోతున్న పసికందును తిరిగి చాలా కష్టపడి తీసుకువస్తుంది. అయితే ఆ పసివాడు తల్లి పాలకు బదులుగా సహజ గోదావరి నీళ్లు త్రాగడం గమనర్హం అతడే మన భూపతి నారాయణ మూర్తి

ఓ బాలుడు ప్రాథమిక పాఠశాలలో చదివే రోజుల్లో అగ్రకులానికి చెందిన తోటి బాలుడ్ని తాకాడు. దాని పర్యవసానంగా ఓ మూర్ఖుని చేతి చెంప దెబ్బలు బలంగా తాకాయి. ఆ బాలుడు శాశ్వతంగా చెవిటివాడైపోయాడు. చెముడు వల్ల ఆగిపోయింది ఆరవ తరగతి లోనే విద్యాభ్యాసం. కానీ ఆ బాలుడే దళితవాద రచయితగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా, హేతువాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలుగు ప్రజాసమితి స్థాపకుడుగా, గ్రామ పంచాయతీ సర్పంచ్ గా విశ్వరూపం చూపించాడు. అణగారిన వర్గాల గొంతుకైనాడు. కొంతకాలం ఎర్ర పతాకాన్ని పట్టుకొని వాటి సిద్ధాంతాల్ని ఆచరిస్తూ, తన రచనలతో దళితుల్ని జాగృతం చేశారు. అగ్గి రవ్వలు లాంటి మాటల ఉపన్యాసలతో దళితుల్లో చైతన్యం రగిలించాడు.

కుల, భూస్వామ్య పెత్తందార్ల వ్యవస్థ రాజ్యమేలుతున్న రోజులవి వ్యవసాయ కూలీల శ్రమ దోపిడ వుతున్న కాలమది శ్రమ దగా పడుతోంది శ్రమ దోపిడీ జరుగుతోంది.

## నాడు... నేడు

పెత్తందార్లు పారిశ్రామిక వేత్తలుగా దళారులు పెద్ద మనుషులు గా చలామణి అవుతున్నారు.

## ఈనాడు...!?

పౌరుషం...
సత్తా లేనోళ్ళు పల్లెల్లో
పౌరుషం.....
సత్తా ఉన్నోళ్లు పరాయి దేశంలో  పని చేసుకొంటున్నారు
పనోళ్లు గానే...!?

గాయపడిన హృదయం...ఉరిమే ఉత్సాహం... నర నరాల్లో చైతన్యం...!?

స్వాతంత్ర్యోద్యమం ఉధృతం గా ఉన్న సమయంలో కాంగ్రెస్ నాయకులతో పాల్గొని జైలుకెళ్లాడు. ఇక్కడ ఉంటే ఉద్యమాల్లో తిరుగు తున్నాడని బర్మాలో ఉన్న తండ్రి దగ్గరికి పంపేశారు.  అక్కడ కొన్నాళ్ళు వంటవాడిగా పనిచేశాడు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ బర్మాపై బాంబుల దాడి చేయటంతో అక్కడి ఉన్న తెలుగోళ్ళు బ్రతుకు జీవుడాంటూ కాలినడకన బర్మా నుండి మలికిపురం చేరుకున్నాడు. ఆ సుదీర్ఘ మృత్యు  ప్రయాణంలో కొందరు తీవ్ర అలసటతో  మరణించారు. కానీ నారాయణమూర్తి క్షేమంగా ఇంటికి వచ్చారు.

## వివాహం..

నిరక్షరాస్యురాలైన మోరి గ్రామానికి చెందిన కమలమ్మను పెళ్ళి

చేసుకున్నారు. ఆమెకు చదువు నేర్పించి ప్రోత్సహించారు. ఆ స్ఫూర్తితో కమలమ్మ కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాల్లో పాల్గొని మహిళా కార్యక్రమాలకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకుంది.

భూపతి అలుపేలేని పోరాట రచన యోధుడు భూపతి చదివింది ఏడో తరగతే. అయితే రాసింది 70 పుస్తకాలు.99 ఏళ్ల వయసొచ్చినా యువకుడిలా సైకిల్‌పై నిత్యం తిరుగుతుండే వారు. సాహిత్యంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొంది దళితకవిగా, అభ్యుదయవాదిగా, ఉపన్యాసకుడిగా భూపతి నారాయణమూర్తి పేరొందారు. అంబేద్కరిజం, మార్క్సిజం భావజాలంతో పదుల సంఖ్యలో పుస్తకాలు రాసి.. ప్రజలకు పంచడం, అవగాహనా కల్పించడం వారి లక్ష్య సాధనకు నిదర్శనం.

ఈ నేపథ్యంలో మార్క్సిస్టులుగా ఉన్నవారు దళితవాదులుగా మారిన కొంతమంది అంబేద్కరిజాన్ని ప్రధానంగా భావిస్తూనే, మార్క్సిస్టు దృక్పథాన్ని జత కలుపుకోవాలని భూపతి నారాయణమూర్తి ఆకాంక్ష. మార్క్సిస్టు మూలసూత్రాల్నీ, అంబేద్కరు భావ జాలన్నీ సంపూర్ణంగా వివరించి ఇరువురు ఏకతాటిపై నడవాలని “దళితవిముక్తి” అనే సిద్ధాంత గ్రంథాన్ని ప్రచురించారు. వీరు 1982లో పుణ్యభూమి కళ్లు తెరిచింది అనే దళితవాద సినిమాను కూడా నిర్మించడం కొసమెరుపు.

కవులు,రచయితల్లాగాభావకవిత్వంతోనో,పదాలప్రాసలతోనోఆయనపుస్తకాలు వ్రాయలేదు కలాన్ని తుపాకీ లా మలచి అక్షర తూటాలను కుళ్ళిపోయిన వ్యవస్థ ఆయువుపట్టునుతూ నాతునకలు చేయాలని నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే, విప్లవకారుడిగా మారి ఉద్యమ క్షేత్రం లో పోరాడారు.” అనుభవాలే అక్షరాలకు ఇంధనాలు. ప్రజల్నుండీ ఏమీ నేర్చుకోని వారెప్పుడూ ప్రజా ఉద్యమ క్షేత్రాల్లో పనిచేయడానికి పనికిరార”ని నిర్మొహమాటంగా చెప్పేవారు

తొలి దళిత కవి కుసుమ ధర్మన్న గురించి పరిశోధన గ్రంథం రాసారు. నేటి నాగులే నాటి బహుజనులనే ఆయన పుస్తకాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధన గ్రంథంగా తీసుకుంది. అలాగే, ‘డొక్కా సీతమ్మ, గన్నవరం అక్విడెక్టు

ప్రదాత' అనే ఆయన వ్యాసాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పాఠ్యాంశంగా స్వీకరించింది. కేంద్రసాహిత్య అకాడెమీ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డుని రాష్ట్రంలో అందుకున్న మొదటి రచయిత వీరే.

తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ ఏ ప్రగతిశీల ఉద్యమం జరిగినా దానికి నిష్కల్మషంగా మద్దతిచ్చి స్వచ్ఛందంగా ప్రచారం చేయడం ప్రజా ఉద్యమాల పట్ల నారాయణ మూర్తి నిబద్ధతకి నిదర్శనం.


పలు స్వచ్ఛంద సంస్థలు మద్యపాన నిషేధం గురించి ప్రచారాలు విస్తృతం గా నిర్వహించడం కన్నా  మద్యపానమా ? మానవత్వమా ??* అనే అద్భుతమైన గ్రంథాన్ని  రచించారు. మద్యపాన వ్యతిరేక ఉద్యమ ఆవశ్యకత ఎందుకనేది సామాన్య ప్రజలకు అర్ధమయ్యేలా రాసారు. అప్పట్లో ఆంధ్రా గాంధీ గా పేరొందిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారి చేత పుస్తకావిష్కరణ అందరిని ఆశ్చర్య పరచిన ఆచరణాశీలి. అందుకనే భూపతి నారాయణ మూర్తి ని ఉద్యమాల సూర్యుడిగా పిలిచే వారు. వీరు చేసిన ఉద్యమాల రికార్డులను ఇంతవరకెవ్వరు చేధించలేరు... లేరు కూడా.

తెలుగు మన మాతృభాష. తెలుగు భాష లోనే ప్రభుత్వ కార్యకలాపాలన్నీ కొనసాగాలని ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. కాని.. ఆ రోజుల్లోనే ఆ దిశగా ఆలోచించి.. ఒక పుస్తకాన్ని  రాశారు భూపతి. ''ఆ పుస్తకాన్ని తెలుగుజాతి పురోగతి సాధించాలంటే మన పాలన  మాతృభాషలోనే ఉండాలన్నది ఆయన ఆశయం.వీటిని యాభైకి పైగా పుస్తకాలు ప్రచురించారు.

'శృంగారానికి సంకెళ్లు' అంటూ విభిన్న తరహా రచనలు కూడా వ్రాసారు. విభిన్న అంశాలపై ఆయన వ్రాసిన 500కు పైబడిన వ్యాసాలు, కథనాలు పలు పత్రికల్లో ప్రచురించబడ్డాయి.

# రచయితే కాదు... మంచి వక్త కూడాను!

అనర్గాలంగా గంటలు తరబడి మాట్లాడే నైపుణ్యం గలవారు. చదివింది తక్కువే. ఆయన జ్ఞాపకశక్తికి వాదన పటిమకు ఔరా అనేవారు. సభకు వచ్చిన వారిని మంత్రముగ్ధులు చేసే వారు అనుటలో అతిశయోక్తి కాదు.



## పుస్తక రచనలు

తెలుగుజాతి-తెలుగుజాతీయత
పాలనా బోధనా జన జీవన రంగాలలో
తెలుగు క్రైస్తవులపై కాషాయం దాడి
బ్రాహ్మణ భావజాలంపై క్షత్రియుల
తిరుగుబాటు కులతత్వాన్ని మూఢత్వాన్ని
పెంచుతున్న విగ్రహారాధన కులవ్యవస్థ-
కమ్యూనిస్టులు
దళితులపై దమనకాండ
రిజర్వేషన్లు పుట్టుపూర్వోత్తరాలు
రిజర్వేషన్లు రాజ్యాంగం
దళితుల అసలుజాతి నాగులు
మార్క్సిస్టు అవగాహనతోనే దళితుల విముక్తి
ప్రాణాంతకమైన తుఫానుల నుండి ప్రజలకు రక్షణ లేదా?
దోపిడి పాలనతో గ్రామీణ మండల వ్యవస్థ
శిథిలావస్థలోనున్న గన్నవరం అక్విడక్టు
తెలుగు ప్రజా సమితి ప్రణాళిక
మధ్యపానమా?మానవత్వమా?
శ్మశానంగా మారుతున్న కోనసీమ
అమరుడు కందిబట్ల నాగభూషణం
దోపిడి వర్గాల పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నిరసించండి
మండలం కమిషన్ నివేదిక -పూర్వాపరాలు
హైందవ సమాజంలో శృంగారానికి సంకెళ్ళు

సైన్స్ అంటే ఏమిటి?
జ్ఞానం ఎలా వస్తుంది?
ఆది బౌద్ధాన్ని నాశనం చేసిన బ్రాహ్మణీయ మహాయానం
బహుజనుల స్థితిగతులు-విముక్తి-ప్రణాళిక - దళిత బహుజనుల
చైతన్యతత్వం - సామాజిక-ఆర్ధిక- రాజకీయ సిద్ధాంత వ్యాసాలు2013

## పురస్కారాలు

హేతువాదంలో తెలుగు విశ్వవిద్యాలయము - కీర్తి పురస్కారం-2015

## ప్రజా సేవకుడు...!?



1953, 1957లలో రెండుసార్లు మలికిపురం సర్పంచ్ గాను ఎన్ని కైయ్యారు ఓ సారైతే ఏకం గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తొలి ఏకగ్రీవం ఇదే కావడం గమనర్హం. బూరుగుపూడి అసెంబ్లీ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థిగాను రాజోలు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేశారు. భూపతి కొంత కాలం వ్యవసాయ కూలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా పని చేశారు.

## హామీ పత్రం

ఉద్యమాల సూర్యుడు భూపతి నారాయణ మూర్తి గారు గురించి చదివితిని. వారి కుటుంబ సభ్యులతో కొన్ని విషయాలు సేకరించి ఈ కథనాన్ని వ్రాశాను. అనువాదం గాని అనుకరణ కాదని హామీ పత్రం వ్రాసి ఇస్తున్నాను.



ఇట్లు
గంటి చంద్రశేఖర్
పొన్నమండ
9133746835




EDITORIAL BOARD

Editor-in-Chief:
Dr. (Mrs.) Radha Kusuma

Co-Editors
Dr. Mantri Pragada Markandeyulu, Litt.D.,
Dr. B. Rama Devi, MA, B Ed.,
Dr. Bhavani Krishnamurthy
Shri A Rammurthy Raju

Management
Dr. Tarapatla Satyaarayanna, Ph.D
Ms. Mamatha Ummadi Singh, MA (Hindi)
Dr Jeldhi Vidhyadhar IRS
Shri Badesab Pinjari
Shri K. Murali Mohan Raju

Legal Advisor
Shri Manuvada Bhanoji Rao High Court Advocate, Hyderabad & Amaravathi.



వాణిజ్య ప్రకటనలు తీసుకోబడును




# కుసుమ జయభేరి

తెలుగు సాహిత్య సేవా సాంస్కృతిక e-మాసపత్రిక

# KUSUMA JAYABHERI E-MAGAZINE

Monthly Telugu Language.


Ph: +91 99892 41319 | Email: kusumajayabheri@gmail.com
www.kusumajayabheri.org